విదేశీ వ్యవహారాలు, జౌళి శాఖల సహాయ మంత్రి శ్రీ పవిత్ర మార్గరీటా సమోవా, నౌయెరో దేశాల్లో పర్యటన (16-22 అక్టోబర్, 2026)

విదేశీ వ్యవహారాలు, జౌళి శాఖల సహాయ మంత్రి శ్రీ పవిత్ర మార్గరీటా [ఎంఒఎస్ (పిఎం)], 2026 అక్టోబర్, 16 నుంచి 22 వరకు స్వతంత్ర దేశమైన సమోవా, నౌయెరో రిపబ్లిక్‌లలో అధికారికంగా పర్యటించారు.

2. సమోవా పర్యటన సందర్భంగా, ఎంఒఎస్ (పిఎం)కు సమోవా ప్రధానమంత్రి గౌరవనీయులైన లావులియాలెమాలియెటోవా లుయేటియా పౌలాటైవావో ఫోసి షిమ్మిత్, ఆయన మంత్రివర్గ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధమైన 'ఆవా' వేడుకతో స్వాగతం పలికారు. ఎంఒఎస్ (పిఎం), ప్రధానమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సామర్థ్య నిర్మాణం, డిజిటల్ అభివృద్ధి, వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం, ఆర్థిక పరస్పర సహకారం, బహుపాక్షిక అంశాలపై చర్చించారు.

3. ఎంఒఎస్ (పిఎం), సమోవా ప్రధానమంత్రి కలిసి ఎస్ఇఎన్ఇఎస్ఇ ప్రాజెక్టు అమలుకు సంబంధించిన అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వృత్తిపరమైన శిక్షణకు మెరుగైన ప్రాప్యత కల్పించడం ద్వారా దివ్యాంగులైన పిల్లలు, వ్యక్తుల సమ్మిళిత భాగస్వామ్యాన్ని, అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

4. ఎంఒఎస్ (పిఎం) గౌరవార్థం సమోవా ప్రధాన మంత్రి అధికారిక విందును కూడా నిర్వహించారు. ఎంఒఎస్(పిఎం) సమోవాలో భారతీయ కమ్యూనిటీ సభ్యులతో సంభాషించారు.

5. ఆక్లాండ్‌లో తన ప్రయాణ విరామ సమయంలో, ఇండియా న్యూజిలాండ్ బిజినెస్ కౌన్సిల్ (ఐఎన్‌జిబిసి) తన గౌరవార్థం నిర్వహించిన వ్యాపార ప్రతినిధులతో సమావేశంలో ఎంఒఎస్ (పిఎం) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వస్త్ర, ఫ్యాషన్ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని, ద్వైపాక్షిక

సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చించారు. న్యూజిలాండ్ జాతి సముదాయాల శాఖ మంత్రి, క్రీడలు మరియు వినోద శాఖ మంత్రి గౌరవనీయులైన మార్క్ మిచెల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఒఎస్ (పిఎం) దుర్గా పూజ వేడుకల్లో కూడా పాల్గొన్నారు. అనంతరం, భారతీయ సమాజ సభ్యులతో విడిగా సమావేశమై మాట్లాడారు.

6. నౌయెరో పర్యటన సమయంలో, ఎంఒఎస్ (పిఎం) రిపబ్లిక్ ఆఫ్ నౌయెరో అధ్యక్షుడు గౌరవనీయులైన డేవిడ్ డబ్ల్యూ. ఆర్. అడెయాంగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, నౌయెరో పార్లమెంట్ స్పీకర్ గౌరవనీయులైన మార్కస్ స్టీఫెన్‌తో విడిగా సమావేశమయ్యారు. ఈ చర్చల్లో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడం, పార్లమెంటరీ పరస్పర మార్పిడులను ప్రోత్సహించడం, సామర్థ్య నిర్మాణం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు.

7. ఎంఒఎస్ (పిఎం), భారత సాంకేతిక మరియు ఆర్థిక సహకార (ఐటిఇసి), భారత సాంస్కృతిక సంబంధాల మండలి (ఐసిసిఆర్) కార్యక్రమాల పూర్వ విద్యార్థులతో పాటు, భారతీయ సమాజ సభ్యులతో కూడా మాట్లాడారు. భారత్–నౌయెరో సంబంధాలను బలోపేతం చేయడంలో వారు అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు.

8. భారతదేశపు త్వరిత ప్రభావ ప్రాజెక్టు (క్యూఐపి)లో భాగంగా, తన పర్యటనను పురస్కరించుకుని నిర్వహించిన చిన్న సైక్లింగ్ కార్యక్రమాన్ని సహాయ మంత్రి (పిఎం) ప్రారంభించారు. ‘బలమైన నౌయెరో కోసం సైక్లింగ్’ అనే ఈ ప్రాజెక్టు స్థానిక క్రీడాకారులను అభివృద్ధి చేయడం, సైక్లింగ్ ద్వారా ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యటనలో భాగంగా ఆయన నౌయెరోలోని ప్రభుత్వ ఆసుపత్రిని, ఫాస్ఫేట్ ఖనిజాల తవ్వక ప్రదేశాలను సందర్శించారు.

9. సహాయ మంత్రి (పిఎం) పర్యటన ద్వారా, అభివృద్ధి సహకారం, సామర్థ్య నిర్మాణం, ప్రజల మధ్య పరస్పర సంబంధాల పెంపు ద్వారా, అలాగే భారత్–పసిఫిక్ దీవుల సహకార వేదిక (ఎఫ్ఐపిఐసి)

చట్రంలోనూ సమోవా, నౌయెరో దేశాలతో భాగస్వామ్యాలను బలోపేతం చేయాలనే భారతదేశ నిబద్ధత పునరుద్ఘాటితమైంది. పసిఫిక్ ద్వీప దేశాల జాతీయ అభివృద్ధి ప్రాధాన్యతలకు, ఆ ప్రాంత ఉమ్మడి ఆకాంక్షలకు మద్దతుగా ఆయా దేశాలతో సన్నిహితంగా కలిసి పనిచేయడానికి భారతదేశం కట్టుబడి ఉంది.

న్యూఢిల్లీ

23 అక్టోబర్, 2026